# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 78 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 09 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 78 09-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-



**ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదు..**

కేంద్రం కీలక ప్రకటన 3లో..

# ఆపరేషన్ సిందూర్ 2.0' ..

**. లాహోర్ లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, రాడార్లను ధ్వంసం చేసిన భారత్**

**పాకిస్థాన్ దూకుడుకు ప్రతిగా ఈ ఉదయం భారత సాయుధ దళాల చర్యలు**

**పాక్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, వ్యవస్థలే లక్ష్యంగా దాడులు**

**నిన్న రాత్రి భారత సైనిక స్థావరాలపై పాక్ డ్రోన్లు, క్షిపణులతో దాడికి యత్నం**

న్యూఢిల్లీ మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు భారత్ మరోసారి గట్టిగా బుద్ధి చెప్పింది. నిన్న రాత్రి భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ జరిపిన దాడులకు సమాధానంగా ఈ ఉదయం భారత సాయుధ దళాలు పాకిస్థాన్‌లోని పలు వ్యూహాత్మక ప్రాంతాల్లో ఉన్న ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, వ్యవస్థలపై దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో లాహోర్‌లోని ఓ ముఖ్యమైన ఎయిర్






డిఫెన్స్ వ్యవస్థ, రాడార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్థాన్ నుంచి ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. దీనికి కొనసాగింపుగా, నిన్న రాత్రి పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణుల సాయంతో ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని పలు సైనిక లక్ష్యాలపై దాడులకు విఫలయత్నం చేసింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూధియానా, అదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తర్‌లాయ్, భుజ్ వంటి ప్రాంతాలు

- తరువాయి 2లో..

# భారత గగనతలంలోకి పాక్ క్షిపణులు..

- ఎస్-400తో ధ్వంసం, హార్పీ డ్రోన్లతో రాడార్లపై దాడి!
- పాక్ ప్రయోగించిన 15 క్షిపణులను నిర్వీర్యం చేసిన భారత వాయుసేన
- రష్యా తయారీ ఎస్-400 వ్యవస్థతో క్షిపణుల కూల్చివేత
- పాక్ రాడార్లపై ఇజ్రాయెల్ హార్పీ డ్రోన్లతో ఎదురుదాడి
- లాహోర్ రాడార్ సహా పలు కీలక వ్యవస్థలు ధ్వంసం
- "ఆపరేషన్ సిందూర్"లో భాగంగా కరాచీ, లాహోర్‌లపై దాడుల వార్తలు



న్యూఢిల్లీ మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాల పొలాల్లో లభ్యమైన క్షిపణి శకలాలు ఎక్కడివన్నది తేలిపోయింది. అవి పాక్ ప్రయోగించగా, భారత్ వాటిని మార్గమధ్యంలోనే తుత్తునియలు చేసింది. భారత నగరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ ప్రయోగించిన క్షిపణులను భారత వాయుసేన సమర్థవంతంగా తిప్పికొట్టింది. రష్యా నుంచి సమకూర్చుకున్న అత్యాధునిక ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్

- తరువాయి 2లో..

## ఆపరేషన్ సిందూర్' గురించి వివరించేందుకు కేంద్రం అఖిలపక్ష సమావేశం



**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత ఆల్ పార్టీ మీటింగ్**

**కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, జై శంకర్, కిరణ్ రిజిజు హాజరు**

**పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వివిధ రాజకీయ పార్టీల నేతలు**

- మిగతా 3లో..

## ప్రధాని మోదీ ఓ 'అనికేత్' పవన్ కల్యాణ్

**అనికేత్ అంటే ఇల్లు లేని వాడని అర్థమన్న పవన్**

**శివుడికి కూడా అనికేత్ అనేది ఒక పేరు అని చెప్పిన డిప్యూటీ సీఎం**

**ఆపరేషన్ సిందూర్ కు పూర్తి మద్దతు తెలిపిన పవన్**

అమరావతి మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తనకున్న ప్రగాఢ విశ్వాసాన్ని, అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రధాని మోదీని "అనికేత్" అంటూ అభివర్ణిస్తూ, ఆయన నిస్వార్థ సేవానిరతిని కొనియాడారు. అదే

- తరువాయి 2లో..






## ఏపీ లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం.. రంగంలోకి ఈడీ!

**వివరాల కోసం సిట్ అధిపతి, విజయవాడ సీపీకి లేఖ రాసిన ఈడీ**

అమరావతి మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సిద్ధమైంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్–2002 ప్రకారం కేసు దర్యాప్తు చేస్తామని ఈడీ తెలిపింది. ఇందులో భాగంగా ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందజేయాల్సిందిగా సిట్ అధిపతి,

- తరువాయి 2లో..

## పునర్విభజన చట్టంలో అమరావతి పేరు .. చంద్రబాబు కేబినెట్ ఆమోదం

**ఆపరేషన్ సిందూరును అభినందిస్తూ ఏపీ కేబినెట్ తీర్మానం**

అమరావతి మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

%అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా రాజధాని అమరావతిగా తీర్మానం చేసింది కేబినెట్. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని మోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై ఆమోదం తెలిపింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై చర్చించింది. 2014 ఆంధ్రప్రదేశ్



- తరువాయి 2లో..




**ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు**

## ప్రజా ప్రభుత్వం బాటలు!

**మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది**

**స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్**

**రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్ డిఐ శ్రీసిటీ ఎల్ జి యూనిట్**

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎపి**

**ఎల్ జి శ్రీసిటీ యూనిట్ కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ**

- మిగతా 3 లో..

## జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం



అమరావతి మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వైసీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, అలాంటి పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, 'జగన్ 2.0'లో వారికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ, పెనుకొండ

- తరువాయి 2లో..

## అవకతవకలకు పాల్పడిన 140 మంది వైద్య సిబ్బందిని తొలగించిన ఏపీ ప్రభుత్వం

అమరావతి మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ వైద్య ఆరోగ్యశాఖ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది.వైద్యులు, సిబ్బందిని విధుల నుంచి తప్పించేయాలని ఆదేశించింది. దాదాపు 140 మంది వైద్యులు, ఇతర సిబ్బంది హాజరు నమోదులో అవకతవకలకు పాల్పడ్డారని,వారందరికి ఉద్యోగుల నుంచి తొలగించాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. పీహెచ్‌సీలు, ఇతర ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు, ఇతర సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ (ముఖఆధారిత హాజరు నమోదు)లో అవకతవకలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. 'పట్టణాల్లో నివసించే వైద్యులు, ఇతర సిబ్బంది సకాలంలో ఆసుపత్రులకు చేరుకోవడం లేదు,అయినా నిర్ణీత సమయంలోనే విధులకు వచ్చినట్లు సమయ వేళలను ఐ–ఫోన్ సాంకేతికతతో మార్చారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించారు' ఈ కారణంతోనే వారందరిని

- తరువాయి 2లో..



తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## ఆపరేషన్..

పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత పకడ్బందీగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినట్టు సైన్యం ప్రకటించింది. ఈ దాడుల్లో ఎంత మంది ఉగ్రవాదులు మరణించారన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది. అదే సమయంలో మన సైన్యానికి ఎటువంటి నష్టం జరగలేదు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకే)లో, పాకిస్తాన్‌లోనూ ఉగ్రవాద శిబిరాలను, వాటి మౌలిక సదుపాయాలను దెబ్బతీసే లక్ష్యంతో సాయుధ దళాలు ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని వాటిపై కేంద్రీకృతంగా దాడులు చేసినట్లు సైన్యం ప్రకటించింది. దాడుల అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. పిఓకెలోని 5, పాకిస్తాన్‌లోని 4 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో పాటు, గతంలో పూంచ్‌లో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ పొందిన కోట్లీలోని గుల్పూర్ స్థావరంపై చేసిన దాడి దృశ్యాల వీడియోను కూడా వారు ప్రదర్శించారు. ఇదొక్కటే కాదు. లాహోర్‌కు 40 కి.మీల దూరంలోని మురిద్కేలోని లష్కరే తోయిబాకు చెందిన స్థావరాన్ని కూడా ధ్వంసం చేసినట్లు, ఇక్కడ 26-11 ముంబాయి దాడులకు పాల్పడిన అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ పొందినట్లు వారు చెప్పారు. మొత్తం 21 స్థావరాలను గుర్తించగా, అందులో తొమ్మిది స్థావరాలను లక్ష్యాలుగా చేసుకుని, విజయవంతంగా దాడులు చేసినట్లు సైన్యం ప్రకటించింది.

ఇరవై ఆరుమంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశ వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ దాడికి కారకులైన ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల, మతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా ప్రజానీకం డిమాండ్ చేసింది. ఆ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశం ఉగ్రవాదులు లక్ష్యంగా తీసుకునే అన్ని చర్యలకు మద్దతు ప్రకటించింది. ఉగ్రవాదులపైనా, వారికి సహకరించే వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశానికి హాజరైన అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. తాజాగా 'ఆపరేషన్ సిందూర్'లో ఉగ్రవాదులపైనే గురిపెట్టి లక్షిత దాడులు చేసినట్లు సైన్యం ప్రకటించింది. ఆ కారణంగానే పాకిస్తాన్‌లోని సాధారణ ప్రజానీకానికిగాని, సైన్యానికిగాని ఎటువంటి హాని జరగలేదని వివరించింది.

పహల్గాం ఉగ్రదాడికి ముందే కాశ్మీర్‌లో ఆ తరహా సంఘటనలు చోటుచేసుకునే అవకాశం గురించి నిఘా వర్గాలు హెచ్చరించినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని వార్తా కథనాలు వస్తున్నాయి. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ప్రధాని కాశ్మీర్ పర్యటన రద్దయ్యిందని, అయితే, పహల్గాంలో పర్యాటకుల భద్రతను మాత్రం గాలికొదిలేశారన్నది ఈ కథనాల సారాంశం! వీటిపై వివరణ రాలేదు. మరోవైపు పహల్గాంలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదుల ఆచూకీ ఇంతవరకు లభించలేదు. వారిని ప్రాణాలతో అప్పచెప్పేలా పాకిస్తాన్‌పై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలి. అంతేకాదు, తమ భూభాగం నుండి ఒక్క ఉగ్రవాద స్థావరానికి కూడా ఆశ్రయమియ్యమన్న హామీని పాకిస్తాన్ ప్రభుత్వం నుండి పొందాలి. పహల్గాం ఉగ్రదాడి తరువాత, దేశ వ్యాప్తంగానూ, అంతర్జాతీయంగానూ లభిస్తున్న మద్దతును ఇందుకోసం కేంద్రం వినియోగించాలి. అంతేకాదు, పహల్గాం ఉగ్రదాడి తరువాత ఒక మతానికి, ప్రాంతానికి చెందిన వారిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్న సంఘటనలు దేశవ్యాప్తంగా చోటుచేసుకున్నాయి. ఈ తరహా దాడులు దేశ సమైక్యతకు తీరని నష్టం చేస్తాయి. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రజల ఐక్యతను, దేశ సమైక్యతను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి.

## లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### -అభినందించిన మంత్రి లోకేష్

**సత్యవేడు మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తమ అద్భుత ప్రతిభతో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు సత్యవేడులో గురువారం ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్ లో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు మంత్రి లోకేష్ ను కలిశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మంగళపల్లి జడ్పీ హైస్కూల్ కు చెందిన హేమ, పునీత్ సాయి, లహరి, రేవతి అనే విద్యార్థులు "పై " వాల్యూను ఒక్కొక్కరు 1000 డెసిమెల్స్ ను చూడకుండా చెప్పి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి ఎక్కారు. విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న మంత్రి లోకేష్.. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




## ఆపరేషన్ సిందూర్ 2.0' ..

ఈ లక్ష్యాలలో ఉన్నాయి. అయితే, భారత ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పాకిస్థాన్ జరిపిన దాడులకు సంబంధించిన శకలాలు పలుచోట్ల లభ్యమయ్యాయని, ఇవి పాక్ దుశ్చర్యలకు నిదర్శనమని పేర్కొంది. భారత ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, "ఈరోజు ఉదయం భారత సాయుధ బలగాలు పాకిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో ఎయిర్ డిఫెన్స్ రాడార్లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నాయి. పాకిస్థాన్ ఏ స్థాయిలో, ఏ పద్ధతిలో స్పందించిందో, అదే స్థాయిలో, అదే పద్ధతిలో భారత్ ప్రతిస్పందించింది. మన దాడులతో లాహోర్‌లోని ఒక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైందని విశ్వసనీయంగా తెలిసింది" అని పేర్కొంది.

## భారత గగనతలంలోకి పాక్ క్షిపణులు..

(సుదర్శన చక్ర) ద్వారా సుమారు 15 పాక్ క్షిపణులను కూల్చివేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామం అనంతరం, పాకిస్థాన్ ఎయిర్ డిఫెన్స్ రాడార్ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు ఇజ్రాయెల్ తయారీ హార్పీ డ్రోన్లను భారత్ ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో లాహోర్‌లోని కీలక రాడార్‌తో సహా పలు వ్యవస్థలు ధ్వంసమైనట్లు సమాచారం. వార్తా సంస్థ ఏఎన్ఐ కథనం ప్రకారం, భారత గగనతలంలోకి ప్రవేశిస్తున్న 'కదిలే లక్ష్యాల'ను పసిగట్టిన ఎస్-400 వ్యవస్థ, వాటిని విజయవంతంగా అడ్డుకుంది. దీని తర్వాత, శత్రువుల గగనతల రక్షణ వ్యవస్థలను అణచివేయడంలో ప్రసిద్ధి చెందిన హార్పీ డ్రోన్లను భారత్ రంగంలోకి దించింది. ఈ డ్రోన్లు శక్తివంతమైన పేలుడు పదార్థాలను మోసుకెళ్లడమే కాకుండా, రేడియేషన్ వెలువరించే లక్ష్యాలను స్వయంగా గుర్తించి, వాటిపై దాడి చేయగల ప్రత్యేక నేవిగేషన్ వ్యవస్థను కలిగి ఉంటాయి. నిర్దేశిత ప్రాంతంలోని లక్ష్యాలను ఏ దిశ నుంచైనా ఛేదించగల సామర్థ్యం వీటికి ఉంది. పగలు, రాత్రి వేళల్లో సుమారు తొమ్మిది గంటల పాటు సుదూర లక్ష్యాలపై దాడులు చేయగలవని నిపుణులు చెబుతున్నారు. కాగా, భారత్ 'సుదర్శన చక్ర'గా అభివర్ణించే ఎస్-400 రక్షణ వ్యవస్థలు, ప్రపంచంలోనే అత్యంత ఆధునాతనమైనవిగా పేరుపొందాయి. ఇవి దాదాపు 600 కిలోమీటర్ల దూరం నుంచే శత్రు క్షిపణులను గుర్తించి, 400 కిలోమీటర్ల పరిధిలో వాటిని కూల్చివేయగలవు. ఈ తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉందని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసిన మరుసటి రోజే, పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాలపై డ్రోన్లతో దాడులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా కరాచీ, లాహోర్ వంటి ప్రధాన నగరాలపై ఈ దాడులు జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) అభివృద్ధి చేసిన హార్పీ డ్రోన్లను భారత్ ఉపయోగించినట్లు తెలుస్తోంది.

**హార్పీ డ్రోన్ల ప్రత్యేకతలు:**

ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) అభివృద్ధి చేసిన హార్పీ డ్రోన్ వ్యవస్థను తొలిసారిగా 1989లో ప్రవేశపెట్టారు. అనేక ఆధునిక మార్పులతో ఇది మరింత శక్తివంతంగా తయారైంది. ముఖ్యంగా, హార్పీ ఎన్‌జీ (నెక్స్ట్ జనరేషన్) వేరియంట్, 'ఫైర్ అండ్ ఫర్గెట్' పద్ధతిలో పనిచేసే స్వతంత్ర ఆయుధంగా పేరుగాంచింది. ఇది శత్రు రాడార్ వ్యవస్థలను గుర్తించి, అకస్మాత్తుగా వాటిపై పడిపోతుంది. ఆత్మాహుతి దాడికి పాల్పడి లక్ష్యాలను నాశనం చేస్తుంది. ప్రధానంగా శత్రువుల గగనతల రక్షణ వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే దీని లక్ష్యం. ఐఏఐ ప్రకారం, హార్పీ ఎన్‌జీ ఒక వ్యూహాత్మక ఆయుధం. దీనిని భూమిపై నుంచైనా లేదా నౌకల్లోని కానిస్టర్ల నుంచైనా ప్రయోగించవచ్చు. సుదూర లక్ష్యాలను ఛేదించగల ఈ డ్రోన్లు, శత్రు గగనతలంలో సురక్షిత మార్గాలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**ఐఏఐ ఇతర అధునాతన డ్రోన్లు:**

ఐఏఐ రూపొందించిన సుదూర లక్ష్య ఛేదిత గాల్లో చక్కర్లు కొట్టే ఆయుధాల (%శ్రీశీఅస్త్ర-తీుఅస్త్రవ శ్రీశీఉవతీఱఅస్త్ర ఎబఱఅఉఱశీఅం%) జాబితాలో హార్పీ ఎన్‌జీతో పాటు హారోప్, మినీ హార్పీ కూడా ఉన్నాయి. హారోప్ డ్రోన్, హార్పీ నుంచి అభివృద్ధి చేయబడింది. ఇది భూమి, నౌకల నుంచి ప్రయోగించగలదు మరియు కదిలే, స్థిర లక్ష్యాలపై దాడి చేయగలదు. మినీ హార్పీ ట్రిపుల్ సీకర్ వ్యవస్థతో ప్రతికూల వాతావరణంలోనూ లక్ష్యాలను ఛేదించగలదు.

## ప్రధాని మోదీ ఓ 'అనికేత్' పవన్ కల్యాణ్

సమయంలో, ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు, ముఖ్యంగా "ఆపరేషన్ సిందూర్"కు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని "అనికేత్"గా పేర్కొంటూ పవన్ కల్యాణ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. "'అనికేత్' ఒక పేరు, ఒక సంకల్పం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సన్యాస జీవితంలో 'అనికేత్' అని పిలువబడ్డారు. అనికేత్ అంటే 'ఇల్లు లేనివాడు' అని అర్థం" అని వివరించారు. సృష్టికి శాశ్వత సన్యాసి అయిన శివునికి కూడా "అనికేత్" ఒక పేరని గుర్తుచేశారు. "వారికి (శివునికి) విశ్వంలోని ప్రతి కణం ఒక ఇల్లు. అయినప్పటికీ వారికి సొంత ఇల్లు లేదు. నేడు కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, కామాఖ్య నుండి ద్వారక వరకు మొత్తం భారతదేశాన్ని తనదిగా భావించిన అదే 'అనికేత్' (మోదీ), స్వయంగా ఇల్లు లేనప్పటికీ, 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' కింద కోట్లాది మందికి ఇళ్లను అప్పగించారు" అంటూ ప్రశంసించారు.

## ఏపీ లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం..

### రంగంలోకి ఈడీ!

### వివరాల కోసం సిట్ అధిపతి, విజయవాడ సీపీకి లేఖ రాసిన ఈడీ

విజయవాడ సీపీకి ఈడీ తాజాగా లేఖ రాసింది. అలాగే కేసుకు సంబంధించిన 21/2024 ఎఫ్ఐఆర్ వివరాలు, ఇప్పటి వరకు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు పంపాలని ఈడీ లేఖలో పేర్కొంది. అలాగే ఇప్పటివవరకు ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు, రిమాండ్ రిపోర్టులు తమకు అందజేయాలని కోరింది. ఈ కేసులో అరెస్టయిన నిందితులపై ఛార్జిషీట్ నమోదు చేస్తే వాటి కాపీలను కూడా ఇవ్వాలని తెలిపింది. కాగా, లిక్కర్ స్కాంకు సంబంధించి సిట్ ఇప్పటికే ఎంతో సమాచారాన్ని సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన పీఏ పైలా దిలీప్‌ను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీలోకి తీసుకుని మద్యం కుంభకోణానికి సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అలాగే ఈ కేసులో మరికొన్ని అరెస్టులు కూడా జరిగాయి. ఈ కేసుకు సంబంధించి పలువురికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు వారిని విచారించారు. లిక్కర్ స్కాం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమకు మధ్యంతర రక్షణ కల్పించాలని ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను కోరినప్పటికీ వారికి నిరాశే ఎదురైంది.

## పునర్విభజన చట్టంలో అమరావతి పేరు ..

## చంద్రబాబు కేబినెట్ ఆమోదం

### ఆపరేషన్ సిందూరును అభినందిస్తూ ఏపీ కేబినెట్ తీర్మానం

పునర్విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కేబినెట్ కోరింది. పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది. ఏపీ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనను ఆమోదం తెలిపింది. ఏపీ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు ఓకే చెప్పింది. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్‌కు ఏపీ కేబినెట్ అభినందలు తెలియజేసింది. ప్రధాని, భారత సైన్యానికి అండగా ఉండాలని నిర్ణయించింది. అలాగే ఏపీ రాజధాని అమరావతిగా కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపాలని నిర్ణయించింది. క్యాపిటల్ అమరావతిని ఫ్రీ జోన్‌గా చేసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు.

**ఆపరేషన్ సిందూరును అభినందిస్తూ ఏపీ కేబినెట్ తీర్మానం**

పాక్ ప్రేరేపిత ఉగ్ర శిబిరాలపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూరును విజయవంతంగా నిర్వహించడం పట్ల ఏపీ కేబినెట్ అభినందిస్తూ తీర్మానం చేసింది. గురువారం ఏపీ సచివాలయంలో కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ కీలక అంశాలపై చర్చించి తీర్మానం చేసింది. మంగళవారం రాత్రి భారత ఆర్మీ పాకిస్తాన్‌లోని 9 ఉగ్రశిబిరాలపై చేసిన దాడులు విజయవంతంకావడం పట్ల త్రివిధ దళాలకు అభినందనలు తెలిపింది . తీర్మాన ప్రతిని కేంద్రానికి పంపించనున్నామని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధానికి ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీయే సమావేశంలో నిర్ణయాలకు,రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదతర సంక్షేమ కార్యక్రమాలపై సుధీర్ఘంగా కేబినెట్‌లో సమావేశం జరిగింది. తీరప్రాంత భద్రత, రక్షణరంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.

## జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం

నియోజకవర్గం రొద్దం మండలానికి చెందిన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నేతలతో జగన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... కేవలం వైసీపీని ప్రేమించినందుకు, అభిమానించినందుకు కార్యకర్తలు అనేక బాధలు పడుతున్నారని, వారి ఆవేదనను తాను చూస్తున్నానని అన్నారు. "మీ బాధలు చూస్తున్నాను. హామీ ఇస్తున్నాను. ఎవ్వరినీ వదలం. ఎక్కడున్నా సరే, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం" అని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం చంద్రబాబు, కొందరు పోలీసులు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో, రేపు అదే మొలకెత్తుతుందని జగన్ వ్యాఖ్యానించారు. "ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు ఆనాడు ఎక్కడున్నా, రిటైరైనా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అది మామూలుగా ఉండదు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, ప్రశ్నించకూడదనే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెడుతున్నారని, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. సంబంధం లేని వారిని కూడా కేసుల్లో ఇరికిస్తున్నారని, గతంలో ఇటువంటి రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజల్లో చులకన అయ్యారని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని జగన్ విమర్శించారు. ఈ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా వెంటనే ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని, ఒకరోజు తిరుపతి లడ్డూ వివాదం, మరోరోజు సినీ నటి కేసు అంటూ ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం టీడీపీ వారికి లేదని, ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడంతో, పిల్లలు తమ రూ.15 వేలు, రైతులు రూ.26 వేలు, అవ్వలు రూ.48 వేలు, యువత రూ.36 వేలు ఏమయ్యాయని నిలదీస్తున్నారని, దీనికి సమాధానం చెప్పలేని దుస్థితిలో టీడీపీ ఉందని జగన్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను చంద్రబాబు ప్రభుత్వం నాశనం చేసి, నిర్వీర్యం చేసిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## అవకతవకలకు పాల్పడిన 140 మంది వైద్య సిబ్బందిని తొలగించిన ఏపీ ప్రభుత్వం

తప్పించాలని ఆదేశించారు.మరోవైపు భారత్ పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడి తర్వాత,కేంద్రం సూచనల మేరకు అత్యవసర సమయంలో వైద్య సేవలపరంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సిద్ధమైంది.అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రుల సూపరింటెండెంట్లను ఆదేశించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆధ్వర్యంలో నడిచే జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు సహా ఇతర సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు డీసీహెచ్ సిరి ఓ ప్రకటనలో తెలిపారు. 'అత్యవసర సమయంలో ఎలా వైద్యాన్ని అందించాలన్న దానిపై ఆసుపత్రుల్లో మాక్‌డ్రిల్ నిర్వహించాలి. ఆక్సిజన్ సదుపాయాన్ని మెరుగుపరచాలి. జనరేటర్లను సిద్ధంగా ఉంచాలి. అవసరమైతే వాలంటీర్ల సాయం కోరేందుకు వీలుగా జాబితాలు సిద్ధంచేయాలి' అని వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల అధికారులను సిరి ఆదేశించారు. వైద్య మండలి ఇటీవల ఏపీ ప్రభుత్వం ఫైబర్ నెట్‌లో కూడా ఉద్యోగుల్ని తొలగించిన సంగతి తెలిసిందే వరుసగా ఉద్యోగుల్ని తొలగిస్తూ వస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఉద్యోగుల నియామకం విషయంలో అవకతవకలు జరిగాయనే కారణాలతో వీరిని తప్పించారు.ఆంధ్రప్రదేశ్ నూతన వైద్య మండలి ఛైర్మన్‌గా డాక్టర్ శ్రీహరిరావు విజయవాడలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వైద్య విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేసే విధానాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ విధానాన్ని అమలుచేశారని, 2019 నుంచి నిలిపేశారన్నారు. ఎంబీబీఎస్ ఫైనలియర్‌లో యూనివర్శిటీ, కాలేజీల స్థాయిలో ప్రతిభ చూపిన వారికి బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను 2025-26 విద్యాసంవత్సరం నుంచి అందజేస్తామన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదు..

## కేంద్రం కీలక ప్రకటన



పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ స్ట్రైక్స్‌లో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# ఉత్తరాఖండ్‌లో కూలిన హెలికాప్టర్..

## అనంతపురం ఎంపీ సోదరి మృతి

ఉత్తరాఖండ్‌లో ఇవాళ ఉదయం హెలికాప్టర్ కూలిన ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు పెరిగింది. ఈ ప్రమాద మృతుల్లో ఏపీకి చెందినవారు ఉన్నట్లు గుర్తించారు. అనంతపురం ఎంపీ సోదరి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఉత్తర కాశీ జిల్లాలో గురువారం ఉదయం 9 గంటల సమయంలో హెలికాప్టర్ కూలిన విషయం తెలిసిందే. పర్యాటకులతో గంగోత్రికి వెళ్తున్న హెలికాప్టర్ భగీరథి నది సమీపంలో కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో అందులో ఏడుగురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుల్లో అనంతపురంకి చెందిన ఎంపీ లక్ష్మీ నారాయణ సోదరి వేదవతి కుమారి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆమె భర్త భాస్కర్ (51) ప్రస్తుతం రుషికేశ్ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు ప్రమాద సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.



# సత్యవేడులో మంత్రి లోకేష్ ప్రజాదర్బార్

### -ప్రజల నుంచి వినతులు స్వీకరణ

### -ప్రతిఒక్కరికి అండగా ఉంటామని మంత్రి లోకేష్ భరోసా

**సత్యవేడు మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కూటమి ప్రభుత్వ పాలనలో సామాన్యుల సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా పని చేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. తన తిరుపతి జిల్లా సత్యవేడు పర్యటనలో రెండో రోజు గురువారం ఉదయం స్థానిక సంత ప్రాంగణంలో 62వ ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధ పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం తలారివెట్ట గ్రామంలో తాను 2021లో కొనుగోలు చేసిన 2.22 ఎకరాల భూమిని నిషేధిత జాబితా అయిన 22-ఏ లిస్ట్ లో చేర్చారని, విచారించి తన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని బుచ్చినాయుడు కండ్రిగకు చెందిన హరిప్రసాద్ నాయుకు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న తన 20 ఏళ్ల కుమారుడికి పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని సత్యవేడు మండలం అప్పయ్యపాళెం గ్రామానికి చెందిన ఎస్.వెంకటేష్ నాయుడు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆధార్ సమస్యలతో ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని, అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కుటుంబానికి మంజూరు చేసిన 5 సెంట్ల ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని, వారి బారినుంచి తమ స్థలాన్ని రక్షించడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడుకు చెందిన సీహెచ్ శాంతి విన్నవించారు. ఇంజనీరింగ్ చదివిన తన కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించి



ఆదుకోవాలని సత్యవేడు నియోజకవర్గం నారాయణవనానికి చెందిన ఎన్.భాస్కరన్ విజ్ఞప్తి చేశారు. తమ గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేయాలని సత్యవేడు నియోజకవర్గం ఎరికంబట్టు గ్రామానికి చెందిన టి.దామోదరంరెడ్డి విజ్ఞప్తి చేశారు. కంకర వేసి రోడ్డు పనులు మధ్యలో నిలిపివేయడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గతేడాది తన భర్త మరణించాడని, కుటుంబ పోషణ కోసం వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని సత్యవేడు నియోజకవర్గం రాళ్లకుప్పం గ్రామానికి చెందిన జి.నాగభూషణమ్మ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగం పేరుతో తనవద్ద ఈ.గోపాలకృష్ణ, ఈ.ధనశేఖర్ రూ.3లక్షలు వసూలు చేసి మోసం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని సత్యవేడుకు చెందిన కె.వెంకటేశులు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ సిందూర్' గురించి వివరించేందుకు కేంద్రం అఖిలపక్ష సమావేశం

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత ఆల్ పార్టీ మీటింగ్

### కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, జై శంకర్, కిరణ్ రిజిజు హాజరు

### పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వివిధ రాజకీయ పార్టీల నేతలు

ఆపరేషన్ సిందూర్ గురించి అన్ని రాజకీయ పార్టీలకు వివరించడానికి కేంద్రం గురువారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఉదయం 11 గంటలకు రాజ్‌నాథ్ అధ్యక్షతన అన్ని పార్టీల నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, జై శంకర్, కిరణ్ రిజిజు సహా పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ నుంచి సందీప్ బందోపాధ్యాయ, డీఎంకేకు చెందిన టీఆర్ బాలు సమావేశంలో పాల్గొన్నారు. ఇతర ప్రతిపక్ష నాయకులలో



సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్ గోపాల్ యాదవ్, ఆప్‌కు చెందిన సంజయ్ సింగ్, శివసేన (యూబీటీ)కి చెందిన సంజయ్ రౌత్, ఎన్‌సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సులే, బీజేడీకి చెందిన సస్మిత్ పాత్రా, సీపీఐ(ఎం)కి చెందిన జాన్ బ్రిట్టాస్ ఉన్నారు. ఈ సమావేశంలో పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను రక్షణ మంత్రి పంచుకుంటున్నారు. ఇక, ఈ అఖిల పక్ష సమావేశం గురించి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. "2025 మే 8న ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని కమిటీ రూమ్: %+%-074లో ప్రభుత్వం అఖిల పక్ష నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది" అని ఆయన అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో పర్యాటకులపై దాడికి పాల్పడి 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆ ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌పై బుధవారం తెల్లవారుజామున తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రతిదాడికి దిగి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)తో పాటు పాకిస్థాన్‌లోని మూడు ప్రధాన ఉగ్రవాద సంస్థలు జైషే మహ్మద్, లష్కరే తాయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది.

# ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం బాటలు!

- మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు జైత్రయాత్ర కొనసాగుతుంది
- స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపనున్న ఎల్ జి యూనిట్
- రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక తొలి ఎఫ్ డిఐ శ్రీసిటీ ఎల్ జి యూనిట్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా ఎపి
- ఎల్ జి శ్రీసిటీ యూనిట్ కు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ భూమిపూజ




**తిరుపతి మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో %లా+% ఎలక్ట్రానిక్స్




ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో %లా+% ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. %లా+% ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, %లా+%, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ నేను హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను.

### మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం!

%లా+% ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన -సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదుబీ మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. %లా+% ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. %లా+% సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వృద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

### వాణిజ్యానికి ఎపి గేట్లు తెరిచే ఉన్నాయ్!

ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్ర ఆశయాన్ని నెరవేర్చినప్పుడు మాయాజాలం జరుగుతుంది. %లా+% సంస్థ, దాని భాగస్వాములు కలిసి భారతీయ గడ్డపై %లూ×%-ఆధారిత తయారీ, స్మార్ట్ ఉత్పత్తి ప్రక్రియలు, ఎనర్జీ ఎఫిషియంట్ విధానాలు, అత్యాధునిక సాంకేతికతలను తీసుకువస్తున్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాం. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు - ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మా నిరంతర మద్దతు అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు 94% మెజారిటీతో మ్యాండేట్ ఇచ్చారు. ఉద్యోగాల కల్పనకు యువత మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది.

### ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

ఎల్జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్జి సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం.ఆంధ్రప్రదేశ్ వాణిజ్యానికి తమ ద్వారాలను తెరిచే ఉంటుంది, సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఆతృతగా ఎదురుచూస్తోంది. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమిష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్న ఎల్ జి ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు. ఎల్ జి ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత్ లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో %లా+% ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హెూ, %లా+% ఎలక్ట్రానిక్స్ హెూం సొల్యూషన్స్ సిఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ చైర్మన్ అభిషిక్త్ కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.








తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
శుక్రవారం 09 మే 2025

## చలివేంద్రం ప్రారంభించిన డి.ఎస్.పి వెంకటేశ్వరరావు







ఐ.పోలవరం మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పోలవరం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో డి.ఎస్.పి ఎం. వెంకటేశ్వరరావు, సిఐ బాల సురేష్ బాబు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు పోలవరం గ్రామానికి చెందిన రొక్కాల శ్యాంబాబు మేశిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రారంభంలో డి.ఎస్.పి స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ వేసవిలో ప్రజలు దాహార్తిని తీర్చేందుకు దాతలు స్వయంగా ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సోబ్బన మోహన్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పిల్లి నాగరాజు, కమ్మరగూడెం యువజన నాయకులు గోక హరికృష్ణ, పోలవరం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుపర్తి డేవిడ్ రాజ్, నిర్వాహకులు తొక్కల ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**- అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**







అమలాపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆపరేషన్ సింధూర్ జరుగుతున్న దృష్ట్యా ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆపరేషన్ సింధూర్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో ప్రజలు సంయమన%శీ% పాటించాలని కోరారు. కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సముద్ర తీరం వెంబడి మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.పరిస్థితులకు అనుగుణంగా సున్నితత్వంతో వ్యవహరించాలన్నారు. అసత్య ప్రచారాలు, వందతులు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆపరేషన్ సింధూర్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. యుద్ధ హెచ్చరికల దృష్ట్యా ప్రమాదాల నుంచి పౌరులు, ఆస్తుల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో అత్యవసర సేవలు అందు బాటులో ఉండే విధంగా అగ్నిమాపక, వైద్య, రెస్క్యూ సేవలు అందించడానికి సిద్ధం కావాలన్నారు. పౌర సమాజాన్ని అప్రమత్తం చేయడంలో పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలన్నారు. ప్రజల్లో ఎటువంటి ఆందోళన లేకుండా చూడాలని, వాస్తవ పరిస్థితిని ఎప్పటికప్పుడు సూచనలు, సలహాల రూపంలో ప్రజలకు అందించాలన్నారు. ప్రభుత్వం ద్వారా జారీ చేసే యుద్ధ వాతావరణ వార్తలు, ప్రభుత్వ హెచ్చరికలు అధికారిక ప్రకటనలను అనుసరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వంతెనలు, పరిశ్రమలు, ఇతర ప్రాంతాల్లో విధ్వంసకర దాడులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## స్టాకు యార్డుల్లో సమృద్ధిగా ఇసుక నిల్వ చేయాలి

**- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్- జిల్లాలోని పలు స్టాకు యార్డుల పరిశీలన**







రావులపాలెం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వర్షాకాలంలో భవన నిర్మాణానికి, కార్మికుల ఉపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన ఇసుకను సమృద్ధిగా నిల్వ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అమలాపురం మండల పరిధిలోని కామన గరువు, రావులపాలెం మండలం రావులపాడు పూరేటి వారి చెరువు, ఆలమూరు మండలం జొన్నాడ ఇసుక స్టాక్ యార్డులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో భవన నిర్మాణ రంగాన్ని, కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఇసుకను నిల్వలు ఉంచాలని సూచించారు. స్టాక్ యార్డులో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా ఉండాలన్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయాలు ఉండకూడదన్నారు. వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించడంతో పాటు, పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక తరలింపులో వాహనాలపై రహదారి భద్రత దృష్ట్యా టార్పాలిన్ కప్పాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో ఇసుక కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. వాహనాలకు తప్పని సరిగా జిపిఎస్ ట్రాకింగ్ విధానం ఉండాలన్నారు. ఇసుక ఆన్లైన్, ఆఫ్ లైన్ బుకింగ్, రవాణా రికార్డుల నిర్వహణ అంశాలను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఖర్చులు తగ్గిస్తూ సామర్థ్యాలను పెంచాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కె.మాధవి, పి.శ్రీకర్, జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్. వంశీధర్ రెడ్డి, తహసిల్దార్లు అశోక్ కుమార్, ముక్తేశ్వరరావు, సర్వేయర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బడేటి చంటి



ఏలూరు, మే 08, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సామాన్యుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ముందుకెళ్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. గత వైసిపి హయాంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల్లో కూడా స్కామ్‌లు చేసిన నాయకులు ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. ప్రజా రంజక పాలన అందిస్తూ ప్రజా ప్రభుత్వంగా కూటమి ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న 23 మంది బాధితులకు 17లక్షల 72వేల 581 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందించి, వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవల పరిధిలోనికిరాని అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతోన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. వారి కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోందన్నారు. ఇదిచూసి ఓర్వలేకే వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నారంటూ మండిపడిన ఎమ్మెల్యే చంటి గత ఐదేళ్ళలో పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ పాదయాత్రల పేరుతో ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలంతా గర్వపడే రీతిలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్న ఆయన మంచి ప్రభుత్వంగా కూటమి ప్రజల గుండెల్లో సుస్థిరంగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండ్లి కుమారుడైన రమా సత్యనారాయణ స్వామి








ఆత్రేయపురం, మే 01 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆత్రేయపురం మండలం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ, గోపాల స్వామి వారి దేవస్థానంలోని ఉపాలయమైన శ్రీ రమా సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తె చేసే కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే శ్రీ జగన్మోహిని కేశవస్వామి వారిని రాజమహేంద్రవరం ఎక్సైజ్ డిఎస్పీ వినీష దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా దర్శనం అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో ఆశీర్వచనం చేయించి స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటంతో సత్కరించారు.

## ఉమా సహిత మహానందీశ్వర స్వామి కళ్యాణం

పోలవరం, మే 8 (తెలుగు రాష్ట్రం విలేకరి):



పోలవరం ప్రాజెక్ట్ ఉమా సహిత మహానందీశ్వర స్వామి కళ్యాణాన్ని గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. అగ్రహార బ్రాహ్మణులు కోటంరాజు రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన స్వామివారి కల్యాణ కార్యక్రమంలో స్వామివారికి గోదావరి జలాల అభిషేకం, పంచ అమృత అభిషేకం, నమక చమకాదులతో పుష్పార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, భస్మార్చన కార్యక్రమాలు నిర్వహించారు. పోలవరం ఎస్సై పవన్ కుమార్, కోటంరాజు, రాంబాబు, కృవ్విడి భాస్కరరావు, సోమరావుతో మల్లికార్జునరావు దంపతులు, ఇతర భక్తులు, ప్రాజెక్ట్ కార్మికులు, ఇంజనీర్స్, మెగా సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

## శ్రీ దత్త వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

పోలవరం, మే 8 (తెలుగురాష్ట్రం విలేకరి):

పోలవరం మండలం నూతన గూడెం గ్రామంలో నిర్మించిన శ్రీ దత్త వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం ఆలయ నిర్వాహకులు పేపకాయల వెంకన్న బాబు దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అర్చక వేద పండితులు ర్యాలీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గణపతి హోమం ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# స్టడీ కనెక్ట్ సెంటర్ ను ప్రారంభించిన బడేటి చంటి




**ఏలూరు మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు నగరంలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు స్టడీ కనెక్ట్ ద్వారా విదేశీ విద్యను పొందే అవకాశం ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు నగరంలో ఈరోజు కొత్త బస్టాండ్ పక్కనే ఉన్న అపార్ట్మెంట్లో స్టడీ కనెక్ట్ సెంటర్ ను ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో స్టడీ కనెక్ట్ సెంటర్లో ఏలూరు నగరముతో కలిపి ఏడు సెంటర్లు ఉన్నాయని తెలిపారు. గత 20 సంవత్సరాల అనుభవంతో విద్యార్థులకు విదేశాల్లో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా తగిన ప్రోత్సాహక సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టడీ కనెక్ట్ నిర్వాహకులు రవి, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నిమ్మకాయల సంఘం మాజీ చైర్మన్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

**ఏలూరు మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరుకు చెందిన ఇద్దరు క్రికెట్ బుకీలను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసారు.నిందితునుండీ 1 లాప్ టాప్, 4 సెల్ ఫోన్లు, రెండు మాక్ బుక్స్, బెట్టింగ్ ఉపయోగిస్తున్న పలు పరికరాలు 3. 62 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.ఐపిఎల్ ప్రారంభం అయినప్పటి నుంచి లక్షల్లో నగదు లావాదేవీలు చేసినట్టు హైదరాబాద్ పోలీసులు గుర్తించారు.క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఈముఠాను మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేసిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ నర్సింహ తెలిపిన వివరాలు ప్రకారం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుజిల్లా ఏలూరులోని దత్తాత్రమం రోడ్డులో నివాసం ఉంటున్న పుట్టపూడి వీర నరసింహరాజు (నీటి వ్యాపారం) మరియు అతడి స్నేహితుడు జాగృతుల నర్సింగరావు (హీరో హోండా షోరూంలో వర్క్) ఇద్దరూ ప్రారంభం నుంచి హైదరాబాద్ వచ్చి గాజులరామారం డివిజన్, మహాదేవపురంలో ఓఇంటిని అద్దెకు తీసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.పక్కా సమాచారంతో మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నివాసంపై బుధవారం దాడిచేసి ఈముఠాను అరెస్టు చేశారు. వీరిపై గతంలో అనేక క్రికెట్ బెట్టింగ్ కేసులు ఉన్నట్లు సిఐ నర్సింహ తెలిపారు.వీరిపై ఏలూరులో గతంలో బెట్టింగ్ కేసులు ఉండటంతో ఎవరికీ అనుమానంరాకుండా హైదరాబాదులో స్థావరం ఏర్పరుచుకుని క్రికెట్ బెట్టింగ్ మాత్రం ఏలూరు నగరం, చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలనే టార్గెట్ చేస్తూ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ క్రికెట్ బెట్టింగ్ ముఠా ప్రధాన సూత్రధారులు ఏలూరులోనే ఉన్నట్లు, ఏలూరు నగరంలోనే బెట్టింగ్ కలెక్షన్స్ దందా చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు విచారణలో తేలినట్టు తెలియచేసారు.విద్యార్థులను, యువతను టార్గెట్ చేసుకుని ఈ బెట్టింగ్ ఉచ్చులోకి దింపి వారి జీవితాలు, వారి కుటుంబ భవిష్యత్తును నాశనం చేస్తున్న ఇలాంటి బెట్టింగ్ ముఠా సభ్యులపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తెలియచేసారు. హైదరాబాదులో అరెస్టైన వారిని ఏలూరు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తే అసలు బెట్టింగ్ ముఠా ప్రధాన సూత్రధారులు ఎవరు అనే విషయాలు బయటకు వచ్చేఅవకాశం ఉందని ఏలూరు నగర ప్రజలు కోరుకుంటున్నారు.

# ట్రాన్స్ జెండర్స్ చట్టాలుపై అవగాహన పొంది, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు




**ఏలూరు మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ట్రాన్స్ జెండర్స్ కు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి చట్టాలపైన అవగాహన కలిగించాల్సిన బాధ్యత న్యాయ సేవాధికార సంస్థల పైన ఉందని,అందులో భాగంగా ఈరోజు ట్రాంజెండర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించామని తెలియ జేశారు.సమాజంలో స్త్రీ, పురుషులతో సమానంగా ట్రాన్స్ జెండర్స్ కూడా సమాన హక్కులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,అందరితో సమానంగా సంక్షేమ పథకాలను అందించాలని సూచించారు. వీరికి వసతి,రేషన్,వైద్యం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సమాజంలో కొంతమంది ప్రజలు, అధికారులు తమను వేధిస్తున్నారని వీరి నుండి రక్షణ కల్పించాల్సిందిగా తమ దృష్టికి తీసుకువచ్చారని,మీకు అండగా ఉంటామని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు బరోసానిచ్చారు.కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల అదనపు డైరెక్టరు బి.రామ్ కుమార్,చీఫ్ లీగల్ ఎయుడ్ కౌన్సిల్ పి.యన్.వి.మునీశ్వర రావు,మాస్టర్ ట్రైనరు పి.రత్నరాజు, ఎక్కువ సంఖ్యలో ట్రాన్స్ జెండర్స్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## - ఎమ్మెల్యే అంజిబాబు, వీర రాఘవరావు దంపతులచే సాంప్రదాయ బద్ధంగా స్వామివారిని అమ్మవార్లను పెండ్లి కుమారులు, పెండ్లి కుమార్తె చేయుట- స్వామివారికి రెండున్నర కిలోల వెండి కిరీటం అందజేత



**భీమవరం, మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం జెపి రోడ్డులో శ్రీపద్మావతి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలోని స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను గురువారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలను నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు, కాకులపాటి వీర రాఘవరావు దంపతులచే స్వామివారిని అమ్మవారిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెను సంప్రదాయబద్ధంగా చేశారు. అనంతరం 108 కలశాలతో కలశాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి, అమ్మవారికి చందన అలంకరణ చేశారు. 10న రాత్రి 7.30 గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందని, కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చే స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, ఎమ్మెల్యే అంజిబాబు దంపతులు పట్టు వస్త్రాలను అందిస్తారని ఆలయ ఈవో సత్యనారాయణ రాజు తెలిపారు.స్వామివారికి రెండున్నార కిలోల వెండి కిరీటం అందజేత వేంకటేశ్వర స్వామి వారికి దాతలు రెండున్నార కిలోల వెండి కిరీటాన్ని అందించారు. కాకులపాటి వీర రాఘవరావు దంపతులు ప్రత్యేకంగా రెండున్నర కిలోల వెండితో తయారు చేయించిన వెండి కిరీటాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా దేవస్థానంకు అందించారు. స్వామి వారి కల్యాణం రోజున అలంకరణ చేస్తామని ఈవో తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, ప్రవీణ్ కుమార్, భగత్ సింగ్, ప్రసాద్, ఆకుల కృష్ణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు గాయపడిన జన సైనికునికి రూ 30 వేలు సహాకారం.. ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన భీమవరం 18వ వార్డుకు చెందిన జన సైనికుడు మందూరి జయ ప్రకాష్ కు రాజ్ ట్రస్ట్ గంటా రాజ్ కుమార్ సౌజన్యంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ 30 వేలను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందించారు. తోటివారికి ఆదుకునేందుకు జన సైనికులు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో రాజ్ ట్రస్ట్ చైర్మన్ గంటా రాజ్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, కొప్పినిడి శ్రీనివాస్, బ్యాంక్ బాబీ, రెడ్డి సత్తిబాబు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, యర్రంశెట్టి రాజేష్, రెహ్మాన్, మల్లువలుస రఘుబాబు, తుంపల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి కల్యాణోత్సవం

## -ఈ నెల 7 నుంచి 13 వరకు కొనసాగనున్న ఉత్సవాలు-ఈరోజు రాత్రి శ్రీ సత్య దేవుని దివ్య కళ్యాణం




**అన్నవరం మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కాకినాడ జిల్లా శంఖవరం మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతుంది శ్రీ స్వామివారి కళ్యాణం ఎక్కడ ఎక్కడో నుండి భక్తులు చూడడానికి వస్తారు. గత ఏడాదిలాగే నిరాడంబరంగా వేద పండితులు ఆలయ అర్చకులు వ్రత పురోహితులు భక్తులు మధ్య జరగనుంది రామాలయం పక్కన ఉన్న వార్షిక కళ్యాణమండపం లో శ్రీ స్వామివారి కళ్యాణం నిర్వహించాలని సంకల్పించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు తెలిపారు. 'మే 7 వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు స్వామి అమ్మవార్లను వధూవరులను చేస్తారు " మే 8వ తేదీ రాత్రి 9 గంటలకు శ్రీ సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల కు దివ్య కళ్యాణం నిర్వహిస్తారు 'మే 9వ తేదీ సాయంత్రం స్థాలీపాక హెూమం అరుంధతి నక్షత్రం దర్శనం ఉంటుంది 'మే 10వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పండిత సదస్యం జరుగుతుంది '.మే 11వ తేదీ సాయంత్రం వన విహార మహోత్సవం నిర్వహిస్తారు 'మే 12వ తేదీ ఉదయం 9 గంటలకు పంపా సరోవరం లో శ్రీ స్వామివారికి చక్రస్నానం చేయిస్తారు మధ్యాహ్నం నాకబలి దండియా డింపు జరుగుతుంది ' మే 13వ తేదీ రాత్రి శ్రీస్వామి అమ్మవార్ల శ్రీ పుష్ప యాగం తో ఉత్సవాలు ముగుస్తాయి '

# డ్వాక్రా మహిళల్ని మోసగించిన భారతి ట్రైబల్ ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీపై చర్యలు తీసుకోవాలి






**చింతూరు, మే 8 (తెలుగురాష్ట్రం విలేకరి):**

చింతూరు పంచాయతీ పరిధిలో రత్నాపురం గ్రామంలో 2019 సంవత్సరంలో ది భారతి ట్రైబల్ ఉమెన్ ఎకనామికల్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ అనే సంస్థను ఏర్పాటు చేశారు. దాదాపు ఆదివాసి డ్వాక్రా మహిళలు 776 మంది సభ్యులు జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. జగ్గమ్మను ప్రెసిడెంట్ గా ఆ 776 మంది సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జగ్గమ్మ మాట్లాడుతూ ది భారతి ట్రైబల్ ఉమెన్ ఎకనామికల్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ 2019 సంవత్సరంలో మా రత్నపురం గ్రామంలో వంజం బుల్లమ్మ అనే ఆదివాసీ మహిళ దగ్గర 7 ఎకరాలు లీజుకు తీసుకోవడం జరిగింది. ఆ భూమి లీజుకి తీసుకొని దాదాపు ఐదు సంవత్సరాలు అవుతున్న కూడా ఇంతవరకు ఆ భూమి గల వ్యక్తికి డబ్బులు ఇవ్వలేదు. ఆ భూమిలో రకరకాల కూరగాయలు కూడా పండించుకోవడం జరిగింది. తనకు తెలియకుండా కమిటీ సభ్యులతో కూర్చొని మాట్లాడకుండా నన్ను తొలగించి వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తిని ప్రెసిడెంట్ గా పెట్టుకోవడం జరిగింది. ది భారతి ట్రైబల్ వుమెన్ ఎకనామికల్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ మొత్తం కూడా నా పేరు మీదే రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారు. కరెంటు మీటర్ కూడా నా పేరు మీదుంది. కరెంట్ బిల్లు దాదాపు 40 వేలు వచ్చింది. అది ఎన్నిసార్లు పైనున్న వాళ్ళకి తెలియజేసిన పట్టించుకోవడం లేదు. ఆదివాసి మహిళలకు జీవన ఉపాధి కల్పిస్తామని ఆరోజు అనేక మాటలు చెప్పి ఈరోజు దాన్ని అభివృద్ధి చేసే దాంట్లో ఎవరు కూడా ముందుకు రావడం లేదు. దాదాపు రెండున్నర కోట్లు డబ్బులు ఎవరి దగ్గర ఉన్నాయో అయోమయంలో ఉన్న మహిళలు. దీన్ని నడిపించేది హైదరాబాద్ కు చెందిన శంకర్ ప్రసాద్ అనే వ్యక్తి అలానే గోదావరి నాలెడ్జి అనేది కాకినాడలో రవి అనే వ్యక్తి మోతుగూడెంకి చెందిన శరత్ అనే వ్యక్తి కూడా చూసుకుంటున్నారు. ఆదివాసి డ్వాక్రా మహిళలు 776 సభ్యులకి జీవన ఉపాధి కల్పించాలి. రెండున్నర కోట్లు రూపాయలు ఎవరి దగ్గర ఉన్నాయో ఎంక్వైరీ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ సింధూర్ మాక్ డ్రిల్ అవగాహన



**రాజమహేంద్రవరం, మే 8(తెలుగురాష్ట్రం విలేకరి):**

స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలో రోడ్ కం రైల్వే వంతెన వద్ద 'ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు హాజరై మాట్లాడుతూ ఇటీవల భారత భూ భాగంలో పెహ్లగం ప్రాంతంలో పాకిస్తాన్కు చెందిన ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో యుద్ధ పరిస్థితులు సమయంలో ప్రజలు ఎలా స్పందించాలి, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పరిస్థితుల దృష్ట్యా ఎప్పటికప్పుడు సూచనలను చేస్తూ అప్రమత్తం చెయ్యడం జరుగుతుందన్నారు. బాధ్యత కలిగిన పౌరులుగా మీ భాగస్వామ్యం ఎంతో కీలకం అన్నారు. సైరన్ అల్మరింగ్ మ్రోగించడం జరుగుతుందన్నారు. వాటిని అనుసరించి సురక్షిత ప్రాంతాల్లో ఉండడం, ప్రజలు వారిని వారు రక్షించుకోవడం, ఇతరులను రక్షించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. విపత్తు నివారణ సమయంలో స్పందించే విధంగా యుద్ధ హెచ్చరికల నేపథ్యంలో కూడా ఒక నిర్దిష్ట సమాచారం అనుసరించి ప్రజా స్పందన కలిగి ఉండాలన్నారు. ఇటువంటి సమయంలో గాయాలు బారిన పాడిన వారికి ప్రధమ చికిత్స అందజేయడం, తరలింపు ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, ఆర్ఎంసి అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర రావు, జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్ తదితరులు యుద్ధ హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలను, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను, స్వీయ రక్షణ కోసం చర్యలుపై ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా ప్రసంగించారు.

# కలెక్టర్ ప్రశాంతికి గవర్నర్ ప్రశంసాపత్రం

**రాజమహేంద్రవరం, మే 8(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్గా పి ప్రశాంతి పనిచేసిన సమయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడం, ప్రజా ప్రయోజనాలు నేపథ్యంలో పలు కార్యక్రమాలు చేపట్టినందుకు గాను గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రాజ్ భవన్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పి ప్రశాంతికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా ప్రశంసం పత్రం అందుకునానరు. 2022%-23 % సంవత్సరంలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్గా పనిచేసిన సమయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడం కోసం చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవార్డ్ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి సందేశం ఇస్తూ తూర్పు గోదావరి జిల్లా పరిధిలో రెడ్ క్రాస్ కార్యక్రమాలను చేపట్టడం, సభ్యత్వ నమోదు విషయం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలనీ కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున చేపట్టడం ద్వారా మరింత సమర్థవంతంగా కార్యక్రమాలు చేపట్టడం సాధ్యం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా యూత్ రెడ్ క్రాస్ సభ్యులుగా విద్యార్థులు చేర్పించడం కోసం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని ఒక వేదికగా చేసుకోవాలని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నా



**జంగారెడ్డిగూడెం, మే 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** అప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నిర్దేశించి యూనియన్ ప్రెసిడెంట్ నాగరాజు మాట్లాడుతూ ప్రతినెలా సకాలంలో జీతాలు చెల్లించాలని ఆప్కాస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని లేదా ఆప్కాస్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరూ మున్సిపల్ కార్యాలయ వేదిక ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో నాయకులు గోపి, సుభాని, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన





**రంపచోడవరం, మే 8(తెలుగు రాష్ట్రం విలేఖరి):** రంపచోడవరం మండల కేంద్రంలో గురువారం యూనియన్ బ్యాంక్ ఆవరణలో రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, కూటమి పార్టీల శ్రేణులతో కలిసి అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రంపచోడవరంలో శంకుస్థాపన చేసిన స్థానంలోనే మళ్లీ అన్న క్యాంటీన్ ని ఏర్పాటు చేయుటకు మన కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి రోజుల్లోనే 11 మండలాలతో కూడిన రంపచోడవరం అతిపెద్ద నియోజకవర్గమని, పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పట్టెడు అన్నం అందించాలని లక్ష్యంతో అన్నా క్యాంటీన్ లను ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి విన్నవించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పేరు మీద ఐదు రూపాయలకే అన్నం పెట్టే ఈ పథకం ఎంతో గొప్పదని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ సింహాచలం మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ మన రంపచోడవరంకి రావడంతో ఎంతోమంది ఆనందంగా ఫీలయ్యే వారిలో నేను ఒకరినని అన్నారు. ముందు కూడా మన నియోజకవర్గానికి మరికొన్ని అన్న క్యాంటీన్లు ప్రారంభించుటకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని సూచించారు. జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత మాట్లాడుతూ రంపచోడవరంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేద ప్రజలందరికీ కూడా ఈ అన్న క్యాంటీన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి, చక్రవర్తి, మైనారిటీ నాయకులు యస్ కె. సుబాని, యస్ కె.ఇబ్రహీం, చోటు, పండా చెల్లన్న దొర, కారం సింహాచలం, మల్లిన రామకృష్ణ, కుంభం కొండబాబు, సిద్దా వెంకన్న, గల్లా సత్తిబాబు, గణపతి, సాదల సత్యవతి, పెద్ద కాపు, చక్రపాణి, అచ్చియమ్మ, సూర్య నారాయణ రాజు,రమణ, బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు రౌతు వీరబాబు, కారు లక్ష్మి, రంపచోడవరం మండలం జనసేన పార్టీ కన్వీనర్ కుర్ల రాజశేఖరరెడ్డి, అధ్యక్షులు పాపోలు శ్రీనివాస్, అప్పారావు, కె అబ్బులు, వలాల అబ్బులు, వీరబాబు, రంపచోడవరం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

# సముద్ర తీరం వెంబడి డ్రోన్స్ తో నిరంతర నిఘా

**కాకినాడ మే 08 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



కాకినాడ పోర్ట్ ప్రాంతము,ఎన్టీఆర్ బీచ్, లైట్ హౌస్ ప్రాంతము, జిల్లా తూర్పు సముద్ర తీర ప్రాంతం వెంబడి పటిష్టమైన భద్రత మరియు రక్షణ ఏర్పాటు కొరకు డ్రోన్స్ వినియోగిస్తున్నామని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు.పగలు,రాత్రి డ్రోన్స్ తో స్థానిక పోలీసులు మరియు మెరైన్ పోలీసులు కోస్ట్ గార్డ్ పోలీసుల పహారాతో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, అపరిచిత వ్యక్తులను గుర్తించడం కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు తెలిపారు.కాకినాడ జిల్లా తొండంగి,ఉప్పాడ. కొత్తపల్లి, తిమ్మాపురం, సర్పవరం, కాకినాడ పోర్ట్ మరియు కోరింగ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద బోట్లు సమాచారం ఉంటే తక్షణమే దగ్గరలోని పోలీసులకు తెలియజేయవలసినదిగా కోరారు. ఈ గస్తీ, పగలు రాత్రి కూడా కొనసాగుతుందని తెలియజేశారు.

# వీరజవాన్లకు న్యాయవాదుల సంఘీభావం




**జగ్గయ్యపేట, మే8 (తెలుగురాష్ట్రం విలేకరి):** 150 కోట్ల ప్రజనీకానికి భారత ప్రజాస్వామ్యానికి ప్రతి క్షణం వారి ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతున్న త్రివిధ దళాల వీర సైనికులకు పరిపూర్ణమైన మద్దత్తుతో జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు సారధ్యంలో సంఘీభావ సభ నిర్వహించారు. సభకు న్యాయవాదులు హాజరై ముక్త ఖంఠంతో త్రిదళ వీర జవాన్లకు జై జై లు పలుకుతూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మాట్లాడుతూ రిటైర్డ్ అయిన సైనికులు వారు పదవి విరమణ చేసిన సందర్భంలో వారు ఒక బాండ్ ఇస్తారని, యుద్ధం వచ్చినప్పుడు సైన్యంలోకి రావాలని పిలుపు వచ్చిన వెంటనే సర్వన్ని త్యజించి తన భార్య, పిల్లలను వదలి దేశ ప్రజల రక్షణ కోసం, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడానికి సిద్ధంగా ఉన్నామని వారు మాట్లాడే మాటలకు ప్రజలు యుద్దానికి సిద్ధం అయ్యే విధంగా చైతన్యవంతులై దేశ రక్షణని కాపాడే విధంగా ఉద్యుక్తులవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బద్దుల వెంకటరామయ్య, జి. శ్రీనివాస్ గౌడ్, జోనేబోయిన శ్రీనివాసరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, గుంటక లక్ష్మి నారాయణ, ఎమ్. ఆంజనేయులు, దాసరి నాగేశ్వరావు, ఆరెపల్లి వెంకటేశ్వర్లు, డి. సంతోష్, ఆర్. శ్రీనివాసరావు, శోభ తొరనే, గంటా కృష్ణంరాజు, కే. శ్రీనివాసరావు, బి. దేశింగ్ రాజు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, చిన్న గాంధీ, రవి, నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ





**జగ్గయ్యపేట, మే 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించిన మూడు మండలాలు జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు కు చెందిన 131 మంది రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, లెవెలింగ్ బ్లేడ్లు తదితర యంత్ర సామాగ్రిని జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని రైతులకు సబ్సిడీపై ఇవ్వటం చాలా ఉపయోగకరమని ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 131 మంది రైతులకు 19.5 లక్షల రూపాయల సబ్సిడీతో వివిధ యంత్ర పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రైతు సంఘాలకు 80% సబ్సిడీతో డ్రోన్ సరఫరా చేస్తారని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్నదాత సుఖీభవ పథకం కింద 14000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు మొత్తం కలిపి 20,000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వాటికి సంబంధించిన మార్గదర్శకాలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వివరాలు పరిశీలించిన తర్వాత నగదు జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కాచవరం కాలువ ఎక్స్ చైర్మన్ యానాల గోపి, నంబూరి శ్రీనివాసరావు, వేదాద్రి సర్పంచి పేరయ్య, మాజీ సర్పంచి జగజీవన్, జగ్గయ్యపేట ఏడిఏ సి భవాని, మూడు మండలాల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు

**చింతలపూడి, మే 8 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**



చింతలపూడి మండలంలోని సీతానగరం గ్రామములో రాబడిన విశ్వాసనీయ సమాచారము ప్రకారము నాటు సారాయి స్థావరాలు గ్రామ మహిళా పోలీస్ సమక్షంలో చేసిన దాడులలో గార్లపాటి వెంకటేశ్వరరావు నుండి 4 లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , తదుపరి విచారణలో అతనికి నాటు సారాయి సరఫరా చేసిన చింతంపల్లి గ్రామానికి చెందిన బానవతు స్వాతి అను మహిళ పై పరారీ కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. అలాగే చింతలపూడి మండలంలోని పాత నాటు సారాయి కేసులలో నిందితుడుగా ఉన్న మూడు ఈశ్వర్ ను చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచి , బైండ్ ఓవర్ కే సు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు. అసిస్టెంట్ కమీషనర్ ప్రోహిబిషన్ %ఽ% ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ కె.వి. యన్.ప్రభు కుమార్ చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ నకు అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమము నాటు సారాయి నిర్మూలనకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణవారి గూడెం తెలుగుదేశం గ్రామ కమిటీ ఎన్నిక



**జీలుగుమిల్లి, మే 8(తెలుగు రాష్ట్రం విలేఖరి):** స్వర్ణ వారి గూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సభ్యులను ఉండవల్లి సోమ సుందరం ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో గ్రామ పార్టీ అధ్యక్షులుగా ఎంట్రప్రగడ నారాయణరావు, ఉపాధ్యక్షులుగా గుజ్జు రాంబాబు, సెక్రటరీగా కోనాలా శ్రీనివాసరావు, కోశాధికారులుగా నట్టే నాగరాజు, వల్లభనే సత్యనారాయణ, జుత్తిగ సత్యనారాయణ, తడికమళ్ళ వీర రాఘవులు, తడికమళ్ళ మరియమ్మను ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

# నోవా కాలేజీలో పూర్వపు విద్యార్థుల ఆందోళన



**జంగారెడ్డిగూడెం, మే 8 (తెలుగురాష్ట్రం విలేకరి):** జంగారెడ్డిగూడెం మండలం వేగవరం నోవా కాలేజీలో పూర్వ విద్యార్థుల ఆందోళనకు దిగారు. డీఎస్సీ దరఖాస్తు కోసం తమ సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ సుమారు 35 మంది విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యజమాన్యం ఇష్టానుసారం వ్యవహరిస్తుందంటూ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అసలు తమ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదో అంటూ అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. విద్యార్థులను గత కొన్ని నెలలుగా కాలేజీలు చుట్టూ తిప్పుకుంటున్న కాలేజీ యజమాన్యం, కాలేజీలు చుట్టూ తిరుగుతున్న విద్యార్థులను పట్టించుకోవడం లేదని ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రారంభించిన డీఎస్సీ కోసం దరఖాస్తు చేసుకునేందుకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు అంటూ పూర్వ విద్యార్థుల ఆవాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్వపు విద్యార్థులలో మొన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు ఉన్నారు.

# 32వ సారి రక్తదానం చేసిన భీమనపల్లి రమేష్

**జగ్గయ్యపేట, మే 8 (తెలుగురాష్ట్రం విలేకరి):**



పట్టణానికి చెందిన రమేష్ భీమనపల్లి మానవతా దృక్పథంతో జగ్గయ్యపేటలో ఓ రాజకీయ నాయకుడికి తక్షణం 'ఎ' పాజిటివ్ రక్తం అవసరమయ్యి సమయానికి రక్తం అందక తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే రమేష్ స్పందించి, కోదాడ బ్లడ్ బ్యాంక్‌లో తన 32వ సారి రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 32 సార్లు రక్తదానం చేయడం ఒక గొప్ప విషయం అని, రమేష్ స్ఫూర్తిదాయకుడు అంటూ రక్తం పొందిన నాయకుడి కుటుంబ సభ్యులు, జగ్గయ్యపేట వాసులు, స్థానిక రక్తదాతల సంఘం సభ్యులు రమేష్‌ను ప్రశంసించారు "మానవ సేవే మాధవ సేవ" నినాదంతో రక్తదానం చేయాలని, ప్రతి ఒక్కరూ ఈ సద్విధానంలో పాలు పంచుకోవాలని రమేష్ పిలుపునిచ్చారు.

# హైదరాబాదులో రాయవరం విద్యార్థినిల నృత్య ప్రదర్శన

**- రవీంద్రభారతిలో ఆకట్టుకున్న కూచిపూడి నిత్య ప్రదర్శనలు....**

**రాయవరం, మే 8(తెలుగు రాష్ట్రం విలేఖరి):**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం మండల కేంద్రమైన రాయవరం శ్రీరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు హైదరబాద్ రవీంద్ర భారతిలో చేసిన కూచిపూడి నృత్యప్రదర్శనలు పలువుర్ని ఆకట్టుకోగా ప్రదర్శనలు చేసిన చిన్నారులను గురువారం పలువురు అభినందించారు. రాయవరం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రాజమహేంద్రవరం పట్టణానికి చెందిన నాట్య గురువు చక్రవర్తుల పవన్ కుమార్ వారానికి రెండు రోజులపాటు రెండు సంవత్సరాలు రాయవరం హైస్కూల్ విద్యార్థినిలకు కూచిపూడి నృత్యం పై శిక్షణ ఇచ్చారు. తొలి ప్రదర్శనగా విద్యార్థినిలు గురువారం నృత్య ప్రదర్శన చేశారు. నృత ప్రదర్శన చేసిన ఎం.శరణ్య, ఎం.చరిష్మ, ఎం.రూపశ్రీ, పి.దేవి, గుడాల దీపికలను పాఠశాల హెచ్ఎం వి.శాంతి సునిత, తెలుగు ఉపాధ్యాయుడు దేవరకొండ సుబ్బారావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# జెమీమా శతకం..

## ముక్కోణపు సిరీస్ ఫైనల్లో భారత్



**కొలంబో:**

జెమీమా రోడ్రిగ్స్ (123; 101 బంతుల్లో 15×4, 1×6) శతకంతో అదరగొట్టడంతో మహిళల ముక్కోణపు వన్డే సిరీస్ ఫైనల్లో అడుగుపెట్టింది. బుధవారం భారత్ 23 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. తొలుత భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. జెమీమా సెంచరీతో చెలరేగగా.. స్మృతి మంధాన (51; 63 బంతుల్లో 6×4) దీప్తిశర్మ (93; 84 బంతుల్లో 10×4, 2×6) అర్ధ శతకాలతో సత్తాచాటారు. అనంతరం దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 7 వికెట్లకు 314 పరుగులు చేయగలిగింది. అనెరీ డెర్క్‌సెన్ (81; 80 బంతుల్లో 5×4, 2×6), కెప్టెన్ క్లో ట్రయాన్ (67; 43 బంతుల్లో 4×4, 5×6) పోరాడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో అమన్‌జ్యోత్ కౌర్ (3/59), శ్రీచరణి (1/58), దీప్తిశర్మ (2/57), ప్రతిక రావల్ (1/15) మెరిశారు. నాలుగు మ్యాచ్‌ల్లో మూడింట్లో నెగ్గి.. ఒకదాంట్లో ఓడిన భారత్ 6 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానం సంపాదించింది. శ్రీలంక 3 మ్యాచ్‌ల్లో రెండింట్లో గెలిచి.. ఒకదాంట్లో ఓడి 4 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడిన దక్షిణాఫ్రికా ఫైనల్ బెర్తుకు దూరమైంది. శుక్రవారం శ్రీలంక, దక్షిణాఫ్రికా మధ్య నామమాత్రమైన చివరి లీగ్ మ్యాచ్ జరుగనుంది. ఆదివారం భారత్, శ్రీలంక ఫైనల్లో తలపడతాయి.

# ఎవరు వీరంతా? మేమిద్దరం ఎప్పుడైనా అలా భావించామా?: గౌతమ్ గంభీర్

**రోహిత్ శర్మ టెస్టులకు గుడ్‌బై చెప్పేశాడు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడాల్సిన క్రమంలో నిర్ణయం తీసుకోవడం ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తనను ఎంపిక చేసే అవకాశాలు తక్కువేనని భావించడంతోనే రోహిత్ వీడ్కోలు పలికినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో సోషల్ మీడియాలో గంభీర్‌తో సయోధ్య లేకపోవడం వల్లే రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. దీనిపై గంభీర్ తీవ్రస్థాయిలో స్పందించాడు. ఇదంతా యూట్యూబ్‌లో టీఆర్పీ కోసం చేస్తున్నారని మండిపడ్డాడు.**



"అసలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నవారంతా ఎవరు? కేవలం సోషల్ మీడియాలోనే ఇలాంటివి వస్తున్నాయి. ఇందులో మాట్లాడే ఎక్స్‌పర్ట్ ఎవరు? వీరంతా యూట్యూబ్ ఛానల్ ప్రమోషన్ కోసం, టీఆర్పీ రేటింగ్‌ల కోసమే మాట్లాడతారు. రెండు నెలల కిందట మేం ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచాం. ఒకవేళ మేం సాధించకపోయి ఉంటే.. అప్పుడు మీరేం అడిగి ఉండేవారు? కోచ్ – కెప్టెన్ కలిసి ఛాంపియన్‌గా నిలిపాం. ఇలాంటప్పుడు కూడా మీరు నాకు, రోహిత్‌కు మధ్య ఏదో ఉందని ఎలా అడగగలరు?" అని గంభీర్ () వ్యాఖ్యానించాడు.

**మా అనుబంధం ఇలా..**

"నేను ఎప్పుడూ మనిషిని మనిషిగానే గౌరవిస్తా. భారత క్రికెట్‌కు అతడేం చేశాడనేది అందరికీ తెలుసు. ఆ విషయంలో రోహిత్‌పై ఎప్పుడూ గౌరవం ఉంటుంది. అతడు జట్టులోకి వచ్చిన తొలినాళ్ల నుంచి చూస్తూనే ఉన్నా. ఇలాంటప్పుడు కూడా పదేపదే మా మధ్య ఉన్న సంబంధాలపై ఇంకా ప్రశ్నలు అడగడం సరైంది కాదు. టీఆర్పీ కోసం, యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహించు కోవడానికి ఇలాంటి ప్రశ్నలు అడగాలనుకుంటే అందుకు హోంవర్క్ చేసుకొని రావాలని చెబుతా" అని గంభీర్ తెలిపాడు. రోహిత్ నాయకత్వంలో వరుసగా రెండు టెస్టు సిరీస్‌లను ఓడిపోవడంతో అప్పుడే అతడిపై వేటు పడుతుందని అంతా భావించారు. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం రోహితే వీడ్కోలు చెబుతాడని ఊహించారు. దాదాపు ఐదు నెలల తర్వాత అనూహ్యంగా ఇప్పుడు నిర్ణయం ప్రకటించడం గమనార్హం.

# రోహిత్ రిటైర్‌మెంట్ ప్రకటన విన్నాక షాక్‌కు గురయ్యా: రహానె

**టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు చెబుతున్నట్లు ప్రకటించి రోహిత్ శర్మ అందర్నీ సర్‌ప్రైజ్‌కు గురిచేశాడు. ఈ విషయంపై కోల్‌కతా నైట్‌రైడర్స్ సారథి అజింక్య రహానె స్పందించాడు. తనకు ఈ విషయం ఇప్పుడే తెలిసిందని.. ఆశ్చర్యపోయినట్లు రహానె వ్యాఖ్యానించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా ఓటమి పాలైంది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రహానె మాట్లాడాడు.**

డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్‌కు చుక్కెదురు.. అయినా ప్లేఆఫ్స్ ఛాన్స్ ఇలా!



"నాకు ఈ విషయం తెలియదు. తెలిసి నేను షాక్‌కు గురయ్యా. అప్పుడు నేను మ్యాచ్ ఆడుతున్నా. కాబట్టి దానిపై అవగాహన లేదు. కానీ, రోహిత్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అతడితో కలిసి చాన్నాళ్లు ఆడా. తొలుత మిడిలార్డర్‌లో ఆడేవాడు. తర్వాత ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. పరిస్థితులను అర్థం చేసుకొని ఆడటం అద్భుతం. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేస్తాడు. ఇతర ప్లేయర్లూ అలాగే ఆడాలని కోరుకుంటాడు" అని రహానె (%ూాయఅఎఝ ఝష్ట్రుఅవ%) వెల్లడించాడు. దేశవాళీలో ముంబయి క్రికెట్ జట్టుకు అజింక్య రహానె సారథిగా ఉన్నాడు. అతడి నాయకత్వంలోనే రోహిత్ గత రంజీ ట్రోఫీలోనూ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే.

**వరుణ్‌కు 25 శాతం జరిమానా**

కోల్‌కతా బౌలర్ వరుణ్ చక్రవర్తికి భారీ జరిమానా పడింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా విధించింది. ఆర్టికల్ 2.5 లెవల్ 1 తప్పిదానికి పాల్పడినందుకు వరుణ్‌కు ఫైన్ వేసినట్లు కమిటీ వెల్లడించింది. సీఎస్కే బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఔటై పెవిలియన్‌కు చేరుతున్నప్పుడు వరుణ్ సైగలు చేయడంతోనే జరిమానా పడినట్లు తెలుస్తోంది. "వరుణ్ చక్రవర్తి ఆర్టికల్ 2.5 లెవల్ 1 తప్పిదం చేశాడు. మ్యాచ్ రిఫరీ ఆదేశాల మేరకు అతడికి జరిమానా విధించాం. వరుణ్‌కు 25 శాతం జరిమానాతోపాటు అతడి ఖాతాలోకి ఒక డీమెరిట్ పాయింట్ చేరింది" అని కమిటీ వెల్లడించింది.

# ధర్మశాల కాదు.. అహ్మదాబాద్‌లో ముంబయి-పంజాబ్ మ్యాచ్





**'ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవడంతో ఉత్తరాదిన పలు విమానాశ్రయాలను అత్యవసరంగా మూసివేశారు. ఈ ప్రభావం ఐపీఎల్ మ్యాచ్‌పైనా పడింది. ముంబయి ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య మే 11న ధర్మశాల వేదికగా మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే, కొన్ని కారణాల రీత్యా ఈ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు మార్చారు. ఈ విషయాన్ని గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ అనిల్ పటేల్ ధ్రువీకరించారు.**

"ఈ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లో నిర్వహించాలని బీసీసీఐ రిక్వెస్ట్ చేసింది. మేం అంగీకరించాం. ఈ రోజు ముంబయి ఇండియన్స్ ఆటగాళ్లు నగరానికి చేరుకుంటారు. పంజాబ్ జట్టు ప్రయాణ ప్రణాళికలు ఇంకా తెలియరాలేదు" అని పటేల్ వెల్లడించారు. ధర్మశాల ఎయిర్‌పోర్టు మూసివేత కారణంగానే ముంబయి జట్టు అక్కడకు వెళ్లడం లేదని తెలుస్తోంది. ఇక, ధర్మశాల వేదికగా నేడు పంజాబ్, దిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ యథావిధిగా జరగనుందని ఐపీఎల్ నిర్వాహకులు తెలిపారు. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే రెండు జట్లు అక్కడకు చేరుకోవడంతో ప్రయాణ సమస్య తలెత్తలేదు. కానీ, సాయంత్రం సమయంలో మ్యాచ్‌లో ఫ్లడ్‌లైట్ల వినియోగం భద్రతాపరంగా సమస్యగా మారింది. దీంతో షెడ్యూల్ ప్రకారం మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొనగా.. ఇప్పుడు దానిపై స్పష్టత వచ్చింది.

# 'మీ విజయానికి బాంబులు పేలుస్తాం'.. జైపుర్ క్రికెట్ స్టేడియానికి బెదిరింపు మెయిల్!




**పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన సంగతి తెలిసిందే. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలను కుప్పకూల్చింది. దాదాపు 100 మందిని మట్టుబెట్టినట్లు కేంద్రం వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. ఇదే సమయంలో జైపుర్ క్రికెట్ స్టేడియానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో భద్రతా దళాలు సెక్యూరిటీని కట్టుదిట్టం చేశాయి. దీనిపై స్టేడియం అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం ఐపీఎల్ 2025 సీజన్ కొనసాగుతోంది. జైపుర్ వేదికగానే రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే, మే 16న పంజాబ్ కింగ్స్‌తో రాజస్థాన్ తన చివరి లీగ్‌మ్యాచ్‌ను ఇక్కడే ఆడనుంది.**

జైపుర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియం అధికారులకు ఉదయం 9.13 గంటలకు ఓ మెయిల్ వచ్చిందని పోలీసులు వెల్లడించారు. ఇందులో ఆపరేషన్ సిందూర్ గురించి పేర్కొంటూ.. " ఆపరేషన్ సిందూర్ విజయానికి గుర్తుగా మేం మీ స్టేడియంలో బాంబు పేలుడు నిర్వహిస్తాం. వీలైతే ప్రతిఒక్కరినీ కాపాడుకోండి" అంటూ మెయిల్ వచ్చిందని తెలిపారు. ఈ మెయిల్‌పై అధికారిక వర్గాలు విచారణ మొదలుపెట్టాయి.

# డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్‌కు చుక్కెదురు.. అయినా ప్లేఆఫ్స్ ఛాన్స్ ఇలా!

**డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు చెన్నై సూపర్ కింగ్స్ చెక్ పెట్టింది. కీలక సమయంలో ఓటమిపాలు కావడం కేకేఆర్‌కు ఇబ్బందిగా మారింది. ప్లేఆఫ్స్ నుంచి ఇప్పటికే మూడు టీమ్‌లు ఎలిమినేట్ కాగా.. టాప్ -4లో ఉండేందుకు ఏడు జట్లు రేసులో నిలిచాయి. మరి ఇప్పుడీ ఓటమితో కేకేఆర్‌పై ఎలాంటి ప్రభావం పడింది? కోల్‌కతాతోపాటు మిగతా జట్ల అవకాశాలు ఎలా ఉన్నాయనేది ఓసారి చూద్దాం.**

ప్రస్తుతం కోల్‌కతా నైట్‌రైడర్స్ 12 మ్యాచులు ఆడగా వాటిలో 5 గెలిచింది. ఆరింట్లో ఓడి, ఒక మ్యాచ్ రద్దు కావడంతో 11 పాయింట్లు కేకేఆర్ ఖాతాలో ఉన్నాయి. మరో రెండు మ్యాచులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మే 10న సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఉంది. అయితే, హైదరాబాద్‌లో వర్షం పడే సూచనలు ఉండటంతో మ్యాచ్ నిర్వహణపై అనుమానాలు వస్తున్నాయి. ఇప్పటికే ఎస్‌ఆర్‌హెచ్ ఆడిన గత మ్యాచ్ వర్షం కారణంగానే రద్దైంది. ఒకవేళ కేకేఆర్ సన్‌రైజర్స్‌తో పోరులో ఓడినా.. మ్యాచ్ రద్దైనా ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్లే. ఒకవేళ గెలిచినా.. మే 17న ఆర్సీబీతో మ్యాచ్ కూడా కోల్‌కతాకు కీలకమే. రెండింట్లోనూ విజయం సాధించినా నాకౌట్‌కు చేరుకుంటుందనే భరోసా లేదు. మిగితా జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంది.

**గుజరాత్ - బెంగళూరును దాటడం కష్టమే**

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ టైటాన్స్ (16), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16) చెరో పదకొండేసి మ్యాచులు ఆడేశాయి. ఇందులో ఎనిమిదేసి విజయాలు నమోదు చేశాయి.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## అమిర్ ఖాన్ తో సమావేశమైన అల్లు అర్జున్..





బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమిర్ ఖాన్ ఇంట్లోకి ఓ ప్రత్యేక అతిథి అడుగుపెట్టాడు. ఆయన మరెవరో కాదు, మన తెలుగు స్టార్ ఐకాన్ అల్లు అర్జున్. ముంబయిలో అమిర్ ఖాన్ నివాసానికి బన్నీ ప్రత్యేకంగా వెళ్లి, కొద్దిసేపు అమిర్‌తో ముచ్చటించారు. ఈ భేటీ ఇప్పుడు రెండు పరిశ్రమల్లోనూ చర్చనీయాంశంగా మారింది.ఇద్దరూ ప్రత్యక్షంగా కలిసి మాట్లాడటం అంటేనే ఎంతో ఆసక్తికరంగా మారుతుంది. టాలీవుడ్, బాలీవుడ్ అభిమానుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి. ఈ సమావేశం వెనుక కారణం ఏమై ఉంటుందనే దానిపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఇండస్ట్రీలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, బన్నీఅమిర్ భేటీ వెనుక ఓ బిగ్ బడ్జెట్ ప్రాజెక్ట్ ఉండే అవకాశం ఉందని అంటున్నారు. ఒక సినిమా కోసం ఇద్దరూ కలిసి పని చేయబోతున్నారనే మాటలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇది ఒక పాన్-ఇండియా మూవీగా ఉండే అవకాశాలు ఉన్నాయని టాక్ నడుస్తోంది.

**అమిర్ ఖాన్ 'మహాభారతం'పై దృష్టి పెట్టారా?**

ప్రస్తుతం అమిర్ ఖాన్ 'సితారే జమీన్ పర్' అనే సినిమాలో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత, ఆయన 'మహాభారతం' ప్రాజెక్ట్‌పై ఫోకస్ పెట్టనున్నట్లు ఇప్పటికే హింట్స్ ఇచ్చారు. ఇది అత్యంత భారీ స్థాయిలో రూపొందే సినిమా. ఇందులో దేశం నలుమూలల నుండి స్టార్ హీరోలు ఎంపిక చేయనున్నారట. ఈ నేపథ్యంలో బన్నీతో జరిగిన భేటీ మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది.

**బన్నీ మహాభారతంలో పాత్ర పోషించనున్నారా?**

ఇండస్ట్రీలో వినిపిస్తున్న గాసిప్స్ ప్రకారం, బన్నీకి 'మహాభారతం'లో ఓ ముఖ్యమైన పాత్ర ఇవ్వాలని అమిర్ అనుకుంటున్నారని చెబుతున్నారు. అయితే దీనిపై ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయినా ఇది అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్ అభిమానులు బన్నీ బాలీవుడ్‌లో మెరిసే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు.ఈ భేటీపై సోషల్ మీడియాలో మినీ పెడుతున్న పోస్టులు, ట్రెండింగ్ హ్యాష్‌ట్యాగ్లు చూస్తే స్పష్టమవుతుంది ఇది ఇప్పుడు హాట్ టాపిక్. బన్నీ, అమిర్ కాంబినేషన్ ఎప్పుడు వర్క్ అవుతుందోనని సినీ ప్రేమికులు వేచి చూస్తున్నారు.

## ప్రభాస్ రాజా సాబ్ టీజర్ ఈ నెలలో లేదా..?



రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్ స్ట్రాంగ్ గా ఉంది. కానీ షుటింగ్స్ మాత్రం బాగా లేట్ అవుతున్నాయి. కారణం ఎవరు అనేది పక్కన పెడితే గత ఏప్రిల్ 10న విడుదల చేస్తాం అని చెప్పిన రాజా సాబ్ ను చాలా అంటే చాలా దూరం పోస్ట్ పోన్ చేశారు.మారుతి డైరెక్ట్ చేస్తోన్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ ఫీమేల్ లీడ్ చేస్తున్నారు. హారర్ కామెడీ జానర్ లోనే నెక్ట్స్ లెవల్ అనేలా ఇప్పటి వరకూ ఇండియన్ స్క్రీన్ పై రానంత హారర్ కంటెంట్ తో ఈ చిత్రం రూపొందుతుందని ఆ మధ్య టీజర్ తో చెప్పారు. ఇక ఈ మూవీ షుటింగ్ ఇంకా చాలా పెండింగ్ ఉంది. మరోవైపు విఎఫ్ఎక్స్ కు సంబంధించిన వర్క్స్ కూడా ఉన్నాయి. అయితే మేజర్ పార్ట్ షుటింగ్ అయింది కాబట్టి ఈ సమ్మర్ కు సినిమా విడుదల కాలేదు కనుక.. కనీసం టీజర్ అయినా ఇవ్వాలనుకున్నారు మేకర్స్.రాజా సాబ్ టీజర్ ను మే నెలలోనే విడుదలచేస్తారు అనే ప్రచారం జరిగింది. బట్ అదేం వచ్చేలా లేదు అనేది లేటెస్ట్ న్యూస్. ప్రభాస్ ప్రస్తుతం ఇటలీలో వెకేషన్ లో ఉన్నాడు. అక్కడి నుంచి మే నెలలో ఇక్కడికి వచ్చి ఈ టీజర్ కు డబ్బింగ్ చెబుతాడు అనే ప్రచారం జరిగింది. బట్ అదేం లేదు. ఆయన ఈ సమ్మర్ మొత్తం ఇటలీలోనే ఉండబోతున్నాడు. ఇక్కడ వేడి తగ్గిన తర్వాతే రావాలనుకుంటున్నాడట. ఒకవేళ మేకర్స్ ఒత్తిడి చేస్తే కేవలం డబ్బింగ్ చెప్పడానికి మాత్రం రావొచ్చు అంటున్నారు. అంతే తప్ప మే నెలలో తిరిగి ఇండియాకు వచ్చే ప్లాన్ లేమీ ప్రభాస్ కు లేవుట. సో.. ఈ నెలలో రాజా సాబ్ టీజర్ ప్రభాస్ ఇండియాకు రావడంపై ఆధారపడి ఉంటుంది. రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్ స్ట్రాంగ్ గా ఉంది. కానీ షుటింగ్స్ మాత్రం బాగా లేట్ అవుతున్నాయి. కారణం ఎవరు అనేది పక్కన పెడితే గత ఏప్రిల్ 10న విడుదల చేస్తాం అని చెప్పిన రాజా సాబ్ ను చాలా అంటే చాలా దూరం పోస్ట్ పోన్ చేశారు. మారుతి డైరెక్ట్ చేస్తోన్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ ఫీమేల్ లీడ్ చేస్తున్నారు. హారర్ కామెడీ జానర్ లోనే నెక్ట్స్ లెవల్ అనేలా ఇప్పటి వరకూ ఇండియన్ స్క్రీన్ పై రానంత హారర్ కంటెంట్ తో ఈ చిత్రం రూపొందుతుందని ఆ మధ్య టీజర్ తో చెప్పారు. ఇక ఈ మూవీ షుటింగ్ ఇంకా చాలా పెండింగ్ ఉంది. మరోవైపు విఎఫ్ఎక్స్ కు సంబంధించిన వర్క్స్ కూడా ఉన్నాయి. అయితే మేజర్ పార్ట్ షుటింగ్ అయింది కాబట్టి ఈ సమ్మర్ కు సినిమా విడుదల కాలేదు కనుక.. కనీసం టీజర్ అయినా ఇవ్వాలనుకున్నారు మేకర్స్.

## కమల్ హాసన్ ముందుచూపు బాగుంది



లోకనాయకుడు కమల్ హాసన్ చాలా ప్లాన్డ్ గా ప్రమోషన్ల విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఆకట్టుకునేలా ఉంది. వచ్చే నెల జూన్ 5 విడుదల కాబోతున్న తగ్ లైఫ్ కోసం ఇప్పటి నుంచే పబ్లిసిటీ మొదలుపెట్టేశారు.తెలుగు మీడియాని ప్రత్యేకంగా చెన్నై పిలిపించి మరీ ఇంటర్వ్యూలు ఇవ్వడం అందులో భాగమే. నాయకుడు కలయిక జరిగిన ముప్పై ఎనిమిది సంవత్సరాల తర్వాత మణిరత్నంతో కమల్ చేసిన మూవీ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. మరో హీరోగా శింబు నటించడం, ఏఆర్ రెహమాన్ సంగీతం, పెద్ద క్యాస్టింగ్ లాంటి ఆకర్షణలు అంచనాలు పెంచుతున్నాయి. ఏపీ తెలంగాణలో భారీ రిలీజ్ చేయబోతున్నారు.ఇంత జాగ్రత్త వహించడం వెనుక కారణముంది. తగ్ లైఫ్ కి జూన్ 5 ముందు వెనుకా ఏ సినిమాలు పోటీకి వస్తాయో అంతు చిక్కడం లేదు. పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు మే 30 లేదా జూన్ 12 ఆప్షన్లు చూస్తోంది. ఏ క్షణమైనా అధికారిక ప్రకటన రావొచ్చు. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ వచ్చేది దాదాపు ఖరారు అంటున్నారు కానీ డిస్ట్రిబ్యూటర్ వర్గాల్లో అనుమానాలు లేకపోలేదు. జూన్ 20 కుబేర, సితారే జమీన్ పర్ అటుపై 27 కన్నప్ప వరసగా కాచుకుని ఉన్నాయి. సో మొదటి వారం పది రోజులు తగ్ లైఫ్ కు చాలా కీలకం. ఓపెనింగ్స్ రావాలంటే ఊరికే ఉంటే కుదరదు. అందుకే కమల్ స్వయంగా రంగంలోకి దిగారు.విక్రమ్ బ్లాక్ బస్టర్ సాధించాక కమల్ హాసన్ కు భారతీయుడు 2 రూపంలో షాక్ కొట్టింది. ఆ గాయాన్ని పూర్తిగా మాన్పుతుందనే నమ్మకం తగ్ లైఫ్ ద్వారా వ్యక్తం చేస్తున్నారు. పొన్నియిన్ సెల్వన్ డబ్బింగ్ వెర్షన్లు ఆశించిన స్థాయిలో ఆడనప్పటికీ తగ్ లైఫ్ కి ఎలాంటి ఇబ్బంది లేదని మణిరత్నం భావిస్తున్నారు. పైకి గ్యాంగ్ స్టర్ డ్రామాలా కనిపిస్తున్నప్పటికీ కమర్షియల్ ఎలిమెంట్స్ తో పాటు ఊహించని మలుపులు చాలానే ఉంటాయట. త్రిష హీరోయిన్ గా నటించగా సాన్య మల్హోత్రా లాంటి బాలీవుడ్ క్యాస్టింగ్ ఇందులో భాగమయ్యింది. తగ్ లైఫ్ కనక బ్లాక్ బస్టర్ అయితే రజనీకాంత్ తో ఓ మూవీ చేసే ప్లాన్ లో ఉన్నారు మణిరత్నం.

## టాలీవుడ్ లోకి కత్రినా కైఫ్ రీఎంట్రీ



విక్టరీ వెంకటేశ్ సరసన మల్లీశ్వరి సినిమాలో నటించిన బాలీవుడ్ భామ కత్రినా కైఫ్.. ఈ అమ్మడు ఇప్పుడు అంతగా ఫాం లో లేదు కానీ ఒకప్పుడు అమ్మడు బాక్సాఫీస్ ని షేక్ చేసింది.బీ టౌన్ ఆడియన్స్ డ్రీం గర్ల్ గా కత్రినా అదరగొట్టేసింది. 2003 భూమ్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన ఈ బ్యూటీ ఇప్పటికీ అదే క్రేజ్ కొ నసాగిస్తోంది. లాస్ట్ ఇయర్ మెర్రీ క్రిస్ మస్ తో అలరించిన కత్రినా కైఫ్ నెక్ట్స్ హౌజ్ ఫుల్ 5 తో రాబోతుంది. పెళ్లైనా ఆమె గ్లామర్ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. ఈమధ్య బాలీవుడ్ హీరోయిన్స్ అంతా కూడా పాన్ ఇండియా మోజులో పడ్డారు. అందుకే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమాల వైపు చూస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపిక పదుకొనె, దిశా పటాని, కియరా అద్వాని, జాన్వి కపూర్ ఇలా అందరు కూడా బాలీవుడ్ నుంచి టాలీవుడ్ షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ సినిమా చాన్స్ వస్తే చాలు వాలిపోతున్నారు. కత్రిన తొలి సినిమా భూమ్ తర్వాత చేసిన రెండో సినిమానే మల్లీశ్వరి. ఈ భామ విక్టరీ వెంకటేష్ తో కలిసి మల్లీశ్వరి సినిమా చేసింది. బాలకృష్ణతో అల్లరి పిడుగు లోనూ నటించిందీ బ్యూటీ. తెలుగులో రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇటు వైపు చూడని కత్రినా ఇన్నాళ్లకు మళ్లీ టాలీవుడ్ మీద ఆసక్తి చూపిస్తోందట. మంచి బజ్ ఉన్న సినిమా.. పాన్ ఇండియా మొత్తం ఊపేసే సినిమా చేయాలని కత్రినా భావిస్తోంది.విక్టరీ వెంకటేశ్ సరసన మల్లీశ్వరి సినిమాలో నటించిన బాలీవుడ్ భామ కత్రినా కైఫ్.. ఈ అమ్మడు ఇప్పుడు అంతగా ఫాం లో లేదు కానీ ఒకప్పుడు అమ్మడు బాక్సాఫీస్ ని షేక్ చేసింది. బీ టౌన్ ఆడియన్స్ డ్రీం గర్ల్ గా కత్రినా అదరగొట్టేసింది. 2003 భూమ్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన ఈ బ్యూటీ ఇప్పటికీ అదే క్రేజ్ కొ నసాగిస్తోంది. లాస్ట్ ఇయర్ మెర్రీ క్రిస్ మస్ తో అలరించిన కత్రినా కైఫ్ నెక్ట్స్ హౌజ్ ఫుల్ 5 తో రాబోతుంది. పెళ్లైనా ఆమె గ్లామర్ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. ఈమధ్య బాలీవుడ్ హీరోయిన్స్ అంతా కూడా పాన్ ఇండియా మోజులో పడ్డారు. అందుకే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమాల వైపు చూస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపిక పదుకొనె, దిశా పటాని, కియరా అద్వాని, జాన్వి కపూర్ ఇలా అందరు కూడా బాలీవుడ్ నుంచి టాలీవుడ్ షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ సినిమా చాన్స్ వస్తే చాలు వాలిపోతున్నారు. కత్రిన తొలి సినిమా భూమ్ తర్వాత చేసిన రెండో సినిమానే మల్లీశ్వరి. ఈ భామ విక్టరీ వెంకటేష్ తో కలిసి మల్లీశ్వరి సినిమా చేసింది. బాలకృష్ణతో అల్లరి పిడుగు లోనూ నటించిందీ బ్యూటీ. తెలుగులో రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇటు వైపు చూడని కత్రినా ఇన్నాళ్లకు మళ్లీ టాలీవుడ్ మీద ఆసక్తి చూపిస్తోందట. మంచి బజ్ ఉన్న సినిమా.. పాన్ ఇండియా మొత్తం ఊపేసే సినిమా చేయాలని కత్రినా భావిస్తోంది.

## సహాయంలో నీకు సాటి ఎవరూ లేరు..
## స్టార్ హీరోపై నెట్టింట ప్రశంసల వర్షం



డాన్స్ మాస్టర్, స్టార్ హీరో, డైరెక్టర్‌గానే కాకుండా.. సమాజంలో ఓ మంచి వ్యక్తిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నాడు రాఘవ లారెన్స్ఇప్పటికే ఎంతో మందికి తనకు చేతనైనా సహాయం అందించి అనాథ పిల్లల్లో, ఎంతో మంది అభాగ్యుల్లో దేవుడుగా నిలిచి ఈయన.. ఇప్పుడు మరో గొప్ప పని చేసి నెట్టింట ప్రశంసలు అందుకుంటున్నారు. తాజాగా శివగంగై జిల్లా తిరుప్పువనం సమీపంలోని క్లాధారి గ్రామానికి చెందిన ముత్తు కరుప్పు అనే నిరుపేద ఫ్యామిలీ కూలిపనుల ద్వారా వచ్చిన రూ. 1 లక్షను దాచిపెట్టుకోగా ఆ డబ్బు మొత్తాన్ని చెదలు కుట్టేశాయి. అయితే.. వీరికి సహాయం అందించాలని ఓ వ్యక్తి రాఘవ లారెన్స్‌ను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టగా.. వెంటనే దానిపై రియాక్ట్ అయినా ఈ రియల్ హీరో ఆ కుటుంబం సమాచారం అందించాలని కోరారు.ఇక ఈరోజు ఆ ఫ్యామిలీకి సహాయం కూడా చేసి దానికి సంబంధించిన వీడియోను షేర్ చేశారు. 'అందరికీ హాయ్.. ఒక కూలీ కుటుంబం చాలా సంవత్సరాలుగా దాచుకున్న డబ్బులో లక్ష రూపాయలు చెదపురుగుల వల్ల పోయాయని నాకు వార్త వచ్చింది. వాళ్ల పరిస్థితి తలుచుకుని నా గుండె తరుక్కుపోయింది. కాబట్టి, పోగొట్టుకున్న డబ్బును వారి కోసం విరాళంగా ఇవ్వడానికి నేను సంతోషంగా ఉన్నాను. ఈ వార్త నాకు చేరవేయడంలో పాలుపంచుకున్న మీడియాకు, వ్యక్తులకు ధన్యవాదాలు' అంటూ పోస్ట్ పెట్టారు. ప్రజెంట్ ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. 'నువ్వు దేవుడువి అన్నా.. సహాయం చేయడంలో నీకు సాటి ఎవరూ లేరు' అంటూ కామెంట్స్ పెడుతున్నారు నెటిజన్లు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339